

స్వదేశీ మేళాలో మాట్లాడుతున్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

## స్వదేశీమేళా వేడుక కాదు.. లోతైన తత్వం

### త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త :** స్వదేశీమేళా స్వదేశీ నైపుణ్యాల వేడుక కాదని, ఇది లోతైన తత్వాన్ని ప్రతిబింబిస్తుందని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ మరియూ స్వావలంబీ భారత అభియాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో నిర్వహిస్తున్న స్వదేశీ మేళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి మాట్లాడుతూ స్వదేశీ జాగరణ్ మంచ్ నిర్వహిస్తున్న ఈ స్వదేశీమేళా మన గొప్ప సాంస్కృతిక వారసత్వం, స్వదేశీ నైపుణ్యాల వేడుక మాత్రమే కాదని, ఇ దొక లోతైన తత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. శతాబ్దాలుగా భారతదేశానికి మార్గ నిర్దేశం చేసిన భరత భూమి పురాతన జ్ఞానంలో పాతుకుపోయిన వారసత్వ సంపదకు ప్రతీక అని అన్నారు. స్వదేశీ కేవలం ఆర్థిక భావన మాత్రమేకాదని, ఇది మన స్వావలంబన వ్యక్తీకరణ, బాహ్య దేశాలపై ఆధారపడకుండా పరిష్కారాల కోసం అంతర్గతంగా చూడాలనే ఆలోచనను ప్రోత్సహించే సూత్రమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ నిర్వాహకులను అభినందిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వోకల్ ఫర్ లోకల్ నినాద స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తుల ప్రాచుర్యాన్ని దేశవ్యాప్తంగా ఒక మహా ఉద్యమంగా నిర్వహిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణా ప్రాంత కన్వీనర్ హరీష్ బాబు, గంగోత్రి దెవలపర్స్ ఛైర్మన్ మధురాంరెడ్డి, స్వావలంబి భారత అభియాన్ ప్రాంత కన్వీనర్ జి.రమేష్‌గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేన్ రెడ్డి, స్వదేశీ జాగరణ్ మంచ్ ప్రాంత కో కన్వీనర్లు సిద్దుల అశోక్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లు వపర్ ప్రాజెక్టులపై విచారణ షురూ

### ఫైళ్లను పరిశీలించిన కమిషన్ ఛైర్మన్ జస్టిస్ లోకూర్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఛతీస్‌గఢ్‌తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలతో పాటు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణంలో చోటు చేసుకున్న ఆరోపణలపై కమిషన్ తన విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ మదన్ భీంరావ్ లోకూర్ హైదరాబాద్‌లోని కార్యాలంలో వివిధ ఫైళ్లను పరిశీలించారు. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలు, కరెంటు కొనుగోలుకు సంబంధించి గత ఛైర్మన్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి హయంలో జరిగిన విచారణ డాక్యుమెంట్లను పరిశీలించారు. తదుపరి విచారణ ప్రక్రియపై దృష్టిసారించిన ఆయన కార్యాలయ సిబ్బంతో సమావేశమయ్యారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణాలలో అవకతవకలపై విచారణ చేసిన నరసింహారెడ్డి కమిషన్ నివేదికలను పరిశీలించారు.

## పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన సిసిఐ

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోళ్లు ప్రారంభించింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మార్కెట్‌కు పత్తి రాకను ఆధారంగా చేసుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లో వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒక్క ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులనే పత్తి కొనుగోలు నిమిత్తం సుమారు 11 కాంటాను ఈ మార్కెట్లో ఏర్పాటు సిసిఐ అధికారులు ఏర్పాటు చేశారు. పత్తి విక్రయాల్లో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని పరిష్కరించేందుకు మల్టీ కంట్రోల్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇక రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో సిసిఐతో పాటు, ప్రైవేటు వ్యాపారులు కూడా పత్తి కొనుగోళ్లు చేస్తున్నారు.

# స్పెషల్ పోలీసు బెటాలియన్ల సిబ్బంది కష్టాలు ఇకనైనా తీరేనా?

### బెటాలియన్లలో నామ్‌కేవాస్తేగా మారిన సంక్షేమ సంఘాలు..
### సిబ్బంది కష్టాలు వినే నాథుడు కరవు
### వారం రోజులుగా ఆందోళన చేస్తున్న పోలీసుల కుటుంబీకులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** పోలీసు శాఖ క్రమశిక్షణకు మారు పేరుగా వుందనే విషయం అందరికి తెలిసిందే. ఇందులో మరింత క్రమశిక్షణతో వుండే వి భాగం స్పెషల్ పోలీసు బెటాలియన్లది. కానీ ఇందులో పనిచేసే జవాన్లు, జమేదార్ల పరిస్థితి దారుణంగా వుంటున్నా వారి గురించి పట్టించుకునే నాథుడు కరువవడంతో చివరకు వారి కుటుంబీకులే రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర పోలీసు శాఖ చరిత్రలో ఆ మాటకు వస్తే ఉమ్మడి ఎపి హయాంలో కూడా పోలీసు శాఖలో ఏ వి భాగం సిబ్బంది లేదా వారి కుటుంబీకులు వారం రోజులుగా ఆందోళన చేసిన దాఖలాలు లేవని చెప్పాలి. కానీ తెలంగాణలో తొలిసారిగా వారం రోజులుగా ఒక బెటా లియన్ తరువాత మరో బెటాలియన్ల సిబ్బంది కుటుంబీకులు రహదారులపై ఆందోళనకు దిగడం మొత్తం పోలీసు శాఖకే షాక్‌కు తగిలింది. వీరి డిమాండ్లు ఏమిటనేది ఉన్నతాధికారులు మొదలుకొని బెటాలియన్లలో వుండే కమాండంట్లకు కూడా తెలుసు. అయినా వీటిని పరిష్కరించేందుకు ఎవరూ ముందుకు రారు. ఇదేమంటే అమ్మో రూల్స్ ఒప్పుకోవు...అంటూ ఎవరికి వారు తప్పించుకుంటారు. చివరకు సర్కారు సైతం దీనిపై మౌనంగా వుండడంతో బెటాలియన్ల పోలీసు కుటుంబీకులు ఆందోళన బాటపట్టాల్సి వచ్చింది. బెటాలియన్ల వరకు వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలలో అన్నిచోట్ల ఇవి వున్నాయి. ప్రతీ బెటాలియన్‌లో వెయ్యి మంది వరకు సిబ్బ ంది వున్నారు. ప్రతీ బెటాలియన్‌లో ఒక సంక్షేమ సంఘం అనేది వుంటుంది. ఈ సంఘం ప్రతీ నెల ఒకసారి భేటీ అయి అక్కడి సిబ్బంది సమస్యల గురించి చర్చించి ఒక తీర్మానం చేసి దానిని పై అధికారులకు పంపాలి. దీంతో పాటు ఈ తీర్మానం వీలైనంత త్వరలో అమలయ్యేలా చూడాల్సి వుంది. కానీ చాలావరకు బెటాలియన్ల లో సంక్షేమ సంఘాలు నాంకే వాస్తేగా వున్నాయని ఆందోళన చేస్తున్న సిబ్బంది కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘాలు ఎన్నడో ఒకసారి కానీ సమావేశాలు ని ర్వహించవని, ఒకవేళ నిర్వహించినా తూతూ మంత్రంగా వుంటాయని వారు చెబుతున్నారు. సమావేశంలో తమ సమస్యల గురించి చెబితే ఎవరూ పట్టించుకోరని, ఆ ఖరుకు సెలవుల గురించి కూడా ఎవరూ వినరని ఆందోళన చేస్తున్న సిబ్బంది కుటుంబీకులు అంటున్నారు. ఈ సంక్షేమ సంఘాలను వెంటనే రద్దు చేసి వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి అందులో కొత్తవారిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ సంఘాలు ప్రతీ నెల మొదటి వారంలో సమావేశమయ్యేలా చూడా లని, ఇందులో అన్ని అంశాలు చర్చించేలా చూడాలని, దీంతో పాటు ఈ సంఘాలు చేసే న్యాయమైన తీర్మానాలను పై అధికారులు కచ్చితంగా ఆమోదించి వాటిని అ మలు చేయాలని వారు కోరుతున్నారు. సంక్షేమ సంఘాలలో ఎప్పుడైనా సమావేశాలు నిర్వహించి సమస్యల గురించి చర్చించి తీర్మానాలు చేస్తే వాటిని అమలు చేసే వారు ఎవ రూ లేరని ఆందోళన చేస్తున్న పోలీసు కుటుంబీకులు అంటున్నారు. అటువంటప్పుడు సంక్షేమ సంఘాలు ఎందుకని వారు ప్రశ్నించసాగారు. బెటాలియన్లలో



పనిచేసే సి బ్బంది కుటుంబీకులు చేబట్టిన ఆందోళన వరంగల్ జిల్లా మామనూర్‌లో మొదలు కాగా ఈ తరువాత నల్లగొండ జిల్లా అన్నెపర్తి, నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి, మహ బూబ్‌నగర్ జిల్లా బీచుపల్లి, తాజాగా హైదరాబాద్‌లోని బెటాలియన్లకు విస్తరించింది. సెలవుల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకపోగా బెటాలియన్లలో సిబ్బందితో కమాండంట్లు సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై ఆందోళన చేస్తున్న పోలీసు కుటుంబీకులు ఎలా స్పందిస్తారో? చూడాల్సి వుంది.

## కెటిఆర్ పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టు ఆగ్రహం

### పబ్లిక్ డొమైన్ నుంచి ఆమె వ్యాఖ్యలు తొలగించాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ దాఖలు చేసిన వంద కోట్ల రూపాయల పరువు నష్టం కేసుకు సంబంధించి మంత్రి కొండా సు రేఖపై నాంపల్లి కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం నాంపల్లి కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా కెటిఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరంగా వున్నాయని ఈ సందర్భంగా కోర్టు మండి పడింది.

ఒక బాధ్యత కలిగిన మంత్రి అయివుండి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమిటని నాంపల్లి కోర్టు ప్రశ్నించింది. భవిష్యత్తులో ఇంకెప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని మంత్రి కొండా సురేఖను కోర్టు ఆదేశించింది. కెటిఆర్‌పై మంత్రి సురేఖ చేసిన హేయమైన వ్యా ఖ్యలను వెంటనే పబ్లిక్ డొమైన్ నుంచి తొలగించాలని యూ ట్యూబ్, ఫేస్ బుక్, గూగుల: సంస్థలకు కోర్టు ఆదేశించింది.

కొండా సురేఖ వ్యాఖ్యలు ప్రసారం చేసిన మీ డియా సంస్థలు కూడా వీటిని వెంటనే తొలగించాలని కోర్టు ఆదేశించింది. సోషల్ మీడియాలో కూడా ఈ వ్యాఖ్యలను తొలగించాలని ఆయా సంస్థలను కోర్టు కోరింది.

## ఇరిగేషన్‌లో 500 మంది ఇఇలకు జీతాలు నిలిపివేత

**హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:** ఫైనాన్స్ డిపార్టుమెంట్ అనుమతి లేకుండా నీటిపారుదలశాఖలో పనిచేస్తున్న ఐదు వందల మంది కార్యనిర్వాహక ఇంజనీర్ల బదిలీలు చేశారని డైరెక్టర్ వర్క్ అండ్ అకౌంట్స్ వారి జీతాలను చెల్లించకుండా నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఇరిగేషన్ శాఖలో ప్రభుత్వం బదిలీలపై నిషేధం విధించిన తరువాత ఆలస్యంగా బదిలీలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బదిలీలలకు అవకాశం ఇచ్చినా ఆశాఖలో బదిలీలు చేయడానికి ఉన్నతాధికారులు సుముఖత చూపలేదు. దీనితో నీటిపారుదలశాఖ మంత్రిని నీటిపారుదలశాఖ యూనియన్ నాయకులు బండి శ్రీనివాస్ నాయకత్వంలో కలిసి ప్రత్యేకంగా విన్నపాలు చేయడంతో వారికి బదిలీలు చేసి ఉద్యోగ తృప్తిని కల్పించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. అప్పటికే బదిలీలపై ఫైనాన్స్ డిపార్టుమెంట్ నిషేధం విధించింది.డైరెక్టర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ ఉద్దేశ్యపూర్వకంగా ఇంజనీర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఇంజనీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇలాగే చేశారని వారు చర్చించుకుంటున్నారు. ఈనెల జీతాలు నిలిపివేసేనత డైరెక్టర్ వర్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని ఇంజనీర్ల సంఘం నిర్ణయించుకున్నట్లు సమాచారం. బదిలీలు మేం చేయమనలేదు వారే చేశారని ఇప్పుడు జీతాలు ఇవ్వమనడం ఏంటిని కొంత మంది ఇంజనీర్లు బదిలీని కోరుకోని వారు అంటున్నారు.

## అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
### పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత
### ఖమ్మం బౌద్ధస్తూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది
### ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్

**ఖమ్మం బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం సంస్కృతి, సాంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణవేత్తగా తన కెరియర్‌ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితఃరక్షితఃనినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు.

ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్‌నాథ్‌లాగా బౌద్ధస్తూపం అభివృద్ధి కావాలని అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మంజిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయన్నారు. వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆదార్‌కార్డు, పాన్‌కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందిం చేందుకు ప్రత్యేకంగా క్యాంప్‌లు నిర్వహించడం పట్ల కలెక్టర్‌ను గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయ్యేవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామన్నారు.



## దివ్యాంగుల చట్టం పకడ్బందీగా అమలు

### దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలో వికలాంగుల హక్కుల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేస్తామని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్ ఎం వీరయ్య వెల్లడించారు. ప్రతీ నెలలోనూ రెండు సార్లు మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, వికలాంగుల అభివృద్ధి, వారి సంక్షేమంపై తగిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వికలాంగు సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. దేశంలోనే తొలిసారిగా బెంచ్ మార్క్ వైకల్యం 40 శాతంకే పరికరాలు అందించేలా తీర్మానం చేశామన్నారు. మోటరైజ్డ్ వాహనాలను కూడా 40 శాతం వైకల్యం ఉన్న వారికి కూడా అందిస్తామని చెప్పారు. విద్యార్థి నేస్తం పథకం పేరుతో డిగ్రీ, ఆ పై ఉత్తీర్ణత సాధించిన వారికి ల్యాప్ టాప్‌లు అందచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే వికాలంగులకు బ్యాటరీ వీల్ ఛైర్‌లు కూడా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. వికలాంగులకు అందించే అన్ని పరికరాల్లో 5 శాతం రిజర్వేషన్‌ను పారా క్రీడాకారులకు కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. మెట్రో స్టేషన్, జిల్లా కేంద్రాల్లో ఉపాధి పొందేందుకు 7 సీటర్ ఎలక్రిక్ ప్యాసింజర్లను కూడా అందించేందుకు చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు. మరో పక్క తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద 15 నియోజకవర్గాల్లో వికలాంగుల స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు.


శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో రాష్ట్రస్థాయి ఆర్ఎంపిల రౌండ్‌టేబుల్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్ఎంపి డాక్టర్ల జెఎసి అధ్యక్షుడు పి.మల్లేశం

## ఆర్ఎంపి డాక్టర్లకు బతుకు భరోసా కల్పించాలి

### డాక్టర్ల జెఎసి అధ్యక్షుడు డాక్టర్ పి.మల్లేశం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఆర్ఎంపి డాక్టర్లకు బతుకు భరోసా కల్పించాలని, ఆర్ఎంపి డాక్టర్ల క్లినిక్‌లపై జరుగు తున్న దాడులను నిలిపివేయాలని, గతంలో మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో శిక్షణ పొం దిన ఆర్ఎంపి డాక్టర్లకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, శిక్షణ పొందని వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వా లని రాష్ట్ర ఆర్ఎంపి డాక్టర్ల జెఎసి అధ్యక్షుడు డాక్టర్ పి.మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌పరిధిలోని అనన్య పంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయిలో వివిధ జిల్లాల ఆర్ఎంపి డాక్టర్ల సన్నాహాక (రౌండ్‌టేబుల్) సమావేశం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ఎంపి డాక్టర్ల జెఎసి అధ్యక్షుడు డాక్టర్ పి.మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 50వేల మంది వరకు ఆర్ఎంపి డాక్టర్లు ఉంటారని, గతంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి హయాంలో 50శాతం మంది ఆర్ఎంపి డాక్టర్లకు శిక్షణ ఇచ్చారని, అంతలో తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం కావటంతో సర్టిఫికెట్స్ ఇవ్వలేదని అన్నారు. గ్రామీణ ప్రాం తంలో సేవలు అంది స్తున్న వారిని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. పలు జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి డాక్టర్ల క్లినిక్‌లపై దాడులు కొనసాగుతున్నాయని, వెంటనే వాటిని సంబం ధిత అధికారుల దాడు లను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డిని కూడ కలిసి ఆర్ఎంపి డాక్టర్లకు గుర్తింపు ఇవ్వాలని, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరటం జరిగిందని, శిక్షణ పొందని వారికి శిక్షణ ఇవ్వాలని వినతిపత్రాలు అందజేసి కోరామన్నారు. పల్లె దవాఖానాలో ఆర్ఎంపిలకు అవకాశం కల్పించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ఎంపి డాక్టర్లకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, శిక్షణ పొందని వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే వేలాది మంది ఆర్ఎంపి డాక్టర్లతో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. పలువురు సీనియర్ ఆర్ఎంపి డాక్టర్లు మిట్టపల్లి రాజేశ్వర్‌రందర్, సిపిడబ్ల్యువి అధ్యక్షులు ఎండి హుస్సేన్ మాట్లాడుతూ 70శాతం గ్రామీణ ప్రాంతాలుగ ఉన్న రాష్ట్రంలో ఆర్ఎంపి డాక్టర్లు ప్రాథమిక చికిత్సలు ఆరోగ్యసేవలు అందించటం జరుగుతుదన్నారు. చట్టబద్ధంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని, గ్రామాల్లో ప్రధానంగ గుడి, బడి, వైద్యుడు ఉండాలని చెబుతారని రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపిల విషయంలో పునరాలోచన చేసి తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం స్పందించకుంటే మాత్రం ఉద్యమానికి కార్యచరణకు దిగుతామని వారు స్పష్టం చేశారు.


శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆందోళన చేస్తున్న గురుకుల అభ్యర్థులు

## బ్యాక్‌లాగ్ పోస్టులను అర్హులకు ఇవ్వాలి

### ప్రజాభవన్‌లో గురుకుల అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త:** పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేక ఎదురు చూస్తున్నామని, నూటికి 70శాతం మంది 40సంవత్సరాల నుంచి 45సంవత్సరాల వయసులో ఏజ్ లిమిట్ దాటే పరిస్థితిలో ఉన్నామని, తమను ప్రభుత్వం ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ప్రజావాణికి వచ్చిన గురుకుల అభ్యర్థులు ఆందోళణ నిర్వహించారు. తెలంగాణా గురుకుల బోర్డు ద్వారా గతంలో జరిగిన రెండు నియామకాలలో పోస్టులు నింపే క్రమంలో ముందుగా డిఎల్ రిజల్ట్స్ ప్రకటించి పోస్టింగ్‌లు ఇచ్చిన తరువాత జేఎల్ రిజల్ట్స్ ప్రకటించి పోస్టింగులు ఇచ్చిన తర్వాత పీజీటీ రిజల్ట్ ప్రకటించి పోస్టింగ్స్ ఇచ్చిన తరువాతనే చివరగా టిజిటీ పోస్టింగులను డిసెండింగ్ లో నింపడం వల్ల ఒక్కొక్కరికి 2,3,4పోస్టులు రాలేదన్నారు. జీఓ నెం 81అడ్డు వచ్చే పరిస్థితి రాలేదని, పోస్టులు బ్లాక్ అయ్యే సమస్య కూడా రాలేదన్నారు. ఇపుడు అందుకు భిన్నంగా ఫిబ్రవరి నెలలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ముందుగా పీజీటీ, తర్వాత టిజీటి. జేఎల్, డిఎస్ పోస్టింగులు ఇవ్వడం వల్ల 2500 నుంచి 3000పోస్టులు మిగిలిపోతున్నాయన్నారు.

## 29న ఎంఇఓలకు ప్రత్యేక శిక్షణ

### అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ అంశాలపై ట్రెయినింగ్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాల విద్య శాఖలో ఉన్న మండల విద్యాధికారులకి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గల కుమురం భీమ్ ఆదివాసీ భవన్ అండ్ సేవాలాల్ బంజారా భవన్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణలో అకడమిక్ అంశాలతపాటు, అడ్మినిస్ట్రేషన్ అంశాలను వివరించనున్నారు. రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికారులందరూ.. తమ జిల్లాలోని ఎంఈవోలను ఈ సమావేశాలను పంపించాలని పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలను ఆదేశించారు. ఎంఈవోలు ఉదయం 9.30 గంటల వరకు సమావేశ ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

## రాష్ట్రానికి స్పీకర్‌ని.. నియోజకవర్గానికి వస్తే మీ సోదరుడినే

### ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తా: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే నని, రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన పదవిలో ఉండి అందరితో స్పీకర్ సార్ అని పిలిపించుకున్నా..నియోజకవర్గ ప్రజలకు మాత్రం సోదరుడినేని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్స్ ల ఎ వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని, అక్షరాలా 7 లక్షల కోట్లు అప్పులు చేశారని, దానికి ఇప్పుడు మన ప్రభుత్వం నెలకు 7వేల కోట్ల రూపాయల వడ్డీ కడుతుందని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కష్టపడి పరిస్థితిని దారిలోకి తెచ్చారని తెలిపారు. గతంలో 1వ తేదీ నుంచి మొదలు పెట్టి 30 వ తేదీ వరకు జీతాలు ఇచ్చేవారని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు వస్తున్నాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో తెల్ల రేషన్ కార్డులు ఇయ్యకున్న ఇచ్చినం అంటారని, కటీఆర్, హరీష్ రావుల మాటలు వింటే గజినీ సినిమాలో హీరోలాగా ఉంటాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓడిపోగానే అన్ని మర్చిపోతున్నారని ఉద్ఘాటించారు. దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు టీఆర్ఎస్ ప్రభుత్వం 2017 లోనే అనుమతులు ఇస్తూ జీవో ఇచ్చిందని. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అటవీశాఖ కు నష్టపరిహారం కోసం ఇచ్చిన 135 కోట్ల రూపాయలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు మర్చిపోయి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇంతకు ముందున్న ఎమ్మెల్యే కు రాజకీయ అ ుభవం లేదని, నియోజకవర్గంలో 2014 కు ముందు వేసిన రోడ్లు మాత్రమే ఉన్నాయని, గత పదేళ్ళలో కొత్తగా రోడ్లు వేయలేదని విమర్శించారు. ప్రజలను కులాలు, మతాల వారిగా విడగొట్టడానికే గత ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ గురుకులాల ు వేర్వేరుగా ఏర్పాటు చేశారని, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందరూ కలిసి ఉండాలని ప్రతి నియోజకవర్గంలో రూ.170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇంతకు ముందున్న ముఖ్యమంత్రి తనకోసం, తన కుటుంబం కోసం పని చేశారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కోసం. మనకు ఇచ్చిన వాగ్ధానాల ు అమలు చేయడానికి కష్టపడుతున్నాడని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా ని, ఉడా ఏర్పాటుతో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, 493 గ్రామాలలో సమగ్రమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామాలలో మౌళిక వసతులు బ్రహ్మాండంగా సమకూర్చడానికి నిధులు వస్తాయని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహం ఉంటుందని తెలిపారు. స్థాపిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదలకు స్వంత ఇంటిని కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల రూపాయలు, ఇతరులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,600 ఇళ్ళను మంజూరు చేశారని తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ నియోజకవర్గానికి 7 వేల ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో బండల ఇండ్లు లేకుండా చేస్తానని, రాబోయే రోజుల్లో బెల్టు షాపు లను ఎత్తివేసే విదంగా ప్రయత్నం చేస్తా ని హామీ ఇచ్చారు. వికారాబాద్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి కావలసిన నిధులను ఇస్తానని, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారని అన్నారు. బ్యాంకు తప్పిదాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, డిసెంబర్ 9 నాటికి అర్హులై ఉన్న వారికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తిగా అవుతుందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

